మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



నవతెలంగాణ 1

ఆదివారం 16 జూలై 2023

కుట్టు మిషన్ శిక్షణ అద్భుత అవకాశం



నవతెలంగాణ-నంగునూరు

ఉచిత కుట్టు మిషన్ మహిళలకు అద్భుతమైన అవకాశమని ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని జడ్పీటీసీ తడిసిన ఉమా,రాష్ట్ర ఆయిల్ ఫామ్ సోసైటి ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుక వేణుతో కలిసి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో 20, 30 మంది మహిళలను గుర్తించి కుట్టు మిషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దశలవారీగా అన్ని గ్రామాల్లో మహిళలకు కుట్టు మిషన్ తరగతులు నిర్వహిస్తామన్నారు. అవివాహితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామని, ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని, శిక్షణ అనంతరం మీరంతా స్వశక్తితో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఐకేపీ ఏపీఎం ఆంజనేయులు, ఉప సర్పంచ్ అన్మాసు ప్రకాష్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, ఎంపీటీసీ బెదురు తిరుపతి,బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మహిళా సమైక్య నాయకురాలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

















- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి

నవతెలంగాణ-తొగుట

పంచాయతీ కార్మికులకు జీఓ నెం.60 ప్రకారం వేత నాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయ తీ సిబ్బంది ఆదరినీ పర్మినెంట్ చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శు లుగా నియమించాలన్నారు. ప్రమాద వశాత్తు జీపి కార్మికులు మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. పారిశు ద్ధ్య కార్మికులు గ్రామాల్లో చెత్తాచెదారం, మానవుల, జంతువుల మలం, కుళ్లిపోయిన శవాల తొలగింపు, మురికి కాల్వలను శుభ్రం చేస్తున్నారని తెలిపారు. 12 సంవత్సరాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీలో కొత్త కార్మికులను నియమించినా సమాన వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సర్పంచ్ ఇష్టారాజ్యంగా పంచాయతీలలో కొత్త కార్మికులను నియమిస్తున్నారని, అలా నియామకాలు చేయడం సరి కాదన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదని తెలిపారు. ఫలితంగా కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. పంచాయతీ కార్మికులు శంకరయ్య, మల్లేశం, నాగరాజు, కొమురయ్య, ప్రభాకర్, కనకవ్వ, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికుల సమ్మెకు కళావతి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్మికులు కెసిఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురి అవుతున్నారని, పనికి తగ్గ వేతనం లభించడం లేదని, మల్టీపర్పస్ విధానం వల్ల ఒకే కార్మికుడు అనేక రకాల పనులు నిర్వహించాల్సి వస్తుందని ఆ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల వల్ల రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటున్నాయని, పరిశుభ్ర తలో మన రాష్ట్రం అనేక అవార్డులు సాధించిన ఘనత ఈ గ్రామ పంచాయతీ సిబ్బంది వల్లనేనని, కానీ వీరికి ఏమాత్రం గుర్తింపు లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగు ణంగా ప్రతి కార్మికునికి వేతనం నెలకు రూ.19 వేలకు పెంచా లని, ప్రమాద బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్మి కుల్లో అర్హత ఉన్నవారికి పదోన్నతులు కల్పించాలని ముఖ్యమైన 17 డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, కార్మిక సంఘం నాయకులు వంతం రాజు,సాయిబాబా,బిక్షపతి, మనోజ్,మల్లమ్మ, రాములమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: మండల కేంద్రమైన నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి పదో రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా జేపీసీ నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ మాట్లాడుతూ చేసిన కార్మికులు పారిశు ద్ధ కార్మికులైన స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె విరమించబోమని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల నాయకులు దేవులపల్లి మల్లయ్య, కనకయ్య, ముంద్రాతి మల్లయ్య, పిల్లి రవీందర్, కిషన్, వెంకన్న, బెల్లం బాలయ్య, చేర్యాల రామస్వామి, అంకని పరుశరాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని శనివారం హుస్నాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్, వైసిపి, బీసీ సంఘం, సిపిఐ మహిళా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, పిసిసి సభ్యులు కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, జిల్లా మాజీ కన్వీనర్ వెన్న రాజు, మండల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి అయిలయ్య, వైసిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సిపిఐ మహిళా నాయకురాలు గూడ పద్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలో సఫాయి కార్మికుల సమ్మె శనివారం నాటికి పదో రోజుకు చేరుకుంది. సఫాయి కార్మికులు ఒంటిపై గల చొక్కాలు విప్పేసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు సంజీవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీల నిరవధిక సమ్మెకు బిఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజుల తరబడి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని గ్రామపంచా యతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ప్రమాద బీమాను కల్పించాలన్నారు. కార్మికుల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల కు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలో పనిచేయకుంటే తీవ్ర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సర్పంచ్ కిష్టయ్య, శంకర్, లక్ష్మీ యాదగిరి నరసింహా రెడ్డి నాయకులు రాజేష్, శంకర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్ : గ్రామ పంచాయతీ కార్మికులందరికీ దళిత బంధు అమలు చేయాలని, 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు, ఈఎస్ఐ పీఎఫ్, చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు శనివారం ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికులందరూ నిరుపేద దళిత కుటుంబానికి చెందినవారని, నిరంతరం మురికిలో పని చేస్తూ కొవ్వొత్తుల్లా కరిగిపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని తెలిపారు. సంక్షేమ పథకాలు మొదటి ప్రాధాన్యతగా గ్రామపంచాయతీ కార్మికులకు అమలు చేయాలన్నారు. కార్మికులకు వేతనాలు పెంచి రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. చట్ట ప్రకారం ఆదివారం, పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు వెంకట చారి స్వామి శ్రీనివాస్ సాయిలు, నాగరాజు, నరసింహులు, యాదగిరి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ నర్సాపూర్

ప్రతి పౌరుడు ఓటు హ క్కు కలిగి ఉండాలని జిల్లా కలె క్టర్ రాజర్షిషా అన్నారు. శనివా రం నర్సాపూర్ పట్టణ సమీపం లోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో వి ద్యార్థులకు ఓటర్ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅ తిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈసీఐ ఆదేశం ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఓట్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈసీఐ వెబ్ ద్వారా ఓటును నమోదు చేసుకున్న వారికి ఒక నెలలో ఈపిఐసి కార్డు వస్తుందన్నారు. భారత ఎన్నికల సంఘం సంచార ప్రసార వాహనాలతో అన్ని నియోజకవర్గాలలో ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం వివి ప్యాడ్ ప్రదర్శన రహస్య ఓటింగ్ సరళిపై విద్యార్థులకు డెమో చేసి అవగాహన కల్పించారు. నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు, స్వీప్ నోడల్ రాజిరెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ పాల్గొన్నారు.

ఊర కుక్కల దాడిలో బాలుడికి గాయాలు



నవ తెలంగాణ నర్సాపూర్

ఊర కుక్కల దాడిలో బాలుడికి గాయాలైన సంఘటన నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వీధిలో శనివారం చోటు చేసుకుం ది. నర్సాపూర్ పట్టణానికి చెందిన సురేష్ బాలుడిపై ఊర కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాల య్యాయి. వెంటనే బాలుడిని నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఊర కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఊర కుక్కలను నియంత్రించాలని కోరారు.

పాఠశాలలో కవులకు సన్మానం



నవతెలంగాణ-తొగుట

గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా ప్రముఖ బాల సాహితీవేత్తలు శ్రీ పెందోట వెంకటేశ్వర్లు, కవిశ్రీ తాటికొండ విష్ణుమూర్తిలను సన్మానించా మని సర్పంచ్ బొడ్డు నర్సింలు తెలిపారు. శనివారం మండలం లోని యూపీఎస్ చందాపూర్ పాఠశాలకు వారు ప్రచురించిన 44 పుస్తకాలలో కొన్ని పుస్తకాలను పాఠశాలకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం ఆవశ్యకతను తెలియజేసి, సాహిత్య రచనలో పిల్లలు రాణించేలా సూచనలు చేశారు. వారిని ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్, ఉపాధ్యాయ బృందంతో కలిసి సన్మానించామని సర్పంచ్ తెలిపారు.

భగీరథ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-పుల్కల్

మిషన్ భగీరథ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. శనివారం మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి సాయిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ కార్మికులు చాలీచాలని వేతనాలతో పగలు, రాత్రి తేడా లేకుండా పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనాలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు కావడం లేదని.. ఎవరైనా కార్మికులు ఈ విషయమై యజమాన్యాలను అడిగితే బెదిరిస్తున్నారని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు రూ.18,000 వేతనం ఇవ్వాలన్నారు. వారం రోజుల్లో బకాయి వేతనాలు చెల్లించకుంటే జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి రాములు, నాయకులు కృష్ణ, రాములు, ప్రభాకర్, వెంకటేష్, సిద్ధప్ప, సామెల్, నర్సింలు, రమేష్, సుదర్శన్, ప్రార్లహదా, మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

సర్ సివిరామన్ ఉన్నత పాఠశాలలో బోనాలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని సర్.సి.వి.రామన్ (ఇ మీ) ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాసం తెలంగాణ బోనాలు పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారికి బోనం నైవేద్యంగా తయారు చేసి సమర్పించారు. విద్యార్థులు పోతరాజు వేషధారణలో అందరిని ఆకర్షించారు. విద్యార్థులు శివసత్తుల పూనకాలు మాదిరిగా నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

సమైక్య పాలనలో దుర్భిక్షం.. స్వపరిపాలనలో సుభిక్షం

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట

సమైక్య పాలనలో దుర్భిక్షం.. నేటి స్వపరిపాలనలో సు భిక్షంగా ఉన్నామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు, హ్యాండ్లుమ్కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో మెదక్ నియోజకవర్గం రామాయంపేట కోమటిపల్లి, సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. సంక్షేమం లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, నాటి కాంగ్రెస్, టీడీపీ పాలనలో రూ.200 ఉన్న పెన్షన్ నేడు రూ.2 వేల ఇచ్చి దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుంద న్నారు. వికలాంగుల పెన్షన్ 3 వేల నుంచి 4 వేలకు పెం చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. ఆడబిడ్డ పెళ్లికి కల్యాణ లక్ష్మి, కాన్పు అయితే కేసీఆర్ కిట్టు, బిడ్డ కడుపులో ఉన్నపుడు న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామని, మిషన్ భగీరథ పథకంతో బిడ్డల త్రాగు నీటి కష్టాలను తీర్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. నీళ్ల కోసం కిలోమీ టర్లు నడిచే బాధ తప్పిందని, ఆడపడుచలచులు ఆరుబయ ట కాలు పెట్టకుండా ఇంట్లోకె నల్లా నీళ్ల ఇస్తున్న గొప్ప నా యకుడు కేసీఆర్ అని, మండుటెండలో కూడా క్రమం తప్ప కుండా మంచినీళ్ల అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. రామాయంపేట అభివద్ధి దశల వారీగా చేసుకుందామని, రోడ్ల , మురికి కాలువలకు నిధులు కావా లి అని ఎమ్మెల్యే కోరారని, రెండు రోజుల్లో రూ.20 కోట్లు మంజూరు చేస్తానన్నారు. రామయంపేట అభివద్ధి మరింత చేసుకుందాం ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కరోనా కష్టకాలంలో కూడా అభివద్ధి సంక్షేమాన్ని ఆటంకం లేకుండా నిర్వహించామని, మెదక్ నియోజకవర్గం రామాయంపేట అభివద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, మీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మీ మధ్య లో ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో మరో సారి ఆమెని ఆశీర్వదించాలని కొరారు.



బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

రామయంపేట కోమటిపల్లి 2వ వార్డ్ కౌన్సిలర్ సుందర్‌సింగ్ బీజేపీ పార్టీకి గుడ్‌బై చెప్పారు. 1వ వార్డు కౌన్సిలర్ ఒడ్డే స్వామి నేతత్వంలో కాంగ్రెస్ పార్టీ కి రాజీనా మా చేసి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. దాదాపు గా 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఆమర్ సింగ్, రవిందర్ సింగ్, గణేష్, సిద్ధిరాములు, వివేకానంద, అశోక్, యాదగిరి, రా జు, భైరం అశోక్, శ్రీనివాస్, బాబు, ప్రశాంత్ పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కి చెందిన మాజి సర్పంచ్‌లు, ప్రస్తుత ఉప సర్పంచ్‌లు బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. పటోళ్ల జయరాములు, సోల్కంపల్లి కష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్ గౌడ్, మన్నే మల్లేశం, దుర్గయా, సంయుద్దీన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ బుచ్చి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, మల్లా గౌడ్ సీనియర్ నాయకులు, కుర్మిద్దీన్ సర్పంచ్, ప్రకాష్ ఎంపీటీసీ, విజయ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ ఫోరమ్, జడ్పిటిసి పాండురంగం, సంతోష్ రెడ్డి, మోహన్ గౌడ్ ఎంపీటీసీ ఉన్నారు.

ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకోడం సిగ్గుచేటు

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గెలిచిన నాటి నుంచి నేటి వరకు రూ.100 కూడా నియోజక వర్గానికి తీసుక రాలేదని, తాము తెచ్చిన నిధులు, అభివృద్ధి పనుల దగ్గర ఫొటోలు దిగి తమ వల్లే అభివృద్ధి జరుగుతుందని చెప్పుకోవడం సిగ్గు చేటని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్, పద్మనాభునిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రికుంట గ్రామంలో రూ.25 లక్షల నిధులతో జరగనున్న అభివృద్ధి పనులకు శనివారం జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు మాధవి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు తీగల మంజుల బాలనర్స్ గౌడ్, కండ్లకోయ పర్శరాములు, ఎఎంసీ మాజీ వైస్ చైర్మన్ పండరి లక్ష్మణ్ రావు, టీఆర్ఎస్వీ రాష్ట్ర యువజన నాయకులు తీపి రెడ్డి మహేందర్ రెడ్డి,పీఎసిఎస్ డైరెక్టర్ షేర్ల కైలాసం, మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ, కొత్త కిషన్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలతో సాధ్యంకాని పనులను నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అనంతరం ప్రోసడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమం ఎస్సీ ఎస్టీ విజిల్స్ కమిటీ మెంబర్ గుర్రాల శ్రీను, ఉషి యాదగిరి, హనుమాన్ రెడ్డి సంఘం అధ్యక్షుడు రాజి రెడ్డి, శాలివాహన సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల లచ్చయ్య, బోనాల బాలయ్య, పావగారి శ్రీను, నర్సింలు, తిరుపతి, బుడగజంగల సంఘం అధ్యక్షుడు సత్తయ్య, కృష్ణ, సత్యం మునూర్ కాపు సంఘం అధ్యక్షుడు కూర రాములు, కమిటీ సభ్యులు సత్యనారాయణ, కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యాయని, బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి చిరునామగా అతి తక్కువ కాలంలోనే నిలవడం సీఎం కేసీఆర్ పాలనదక్షితకు నిదర్శనమన్నారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో ప్రజలందరూ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పడం తప్పదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారు అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. బీజేపీ బూత్ అధ్యక్షుడు బోనగిరి బాలరాజు, నాయకులు బోనగిరి స్వామి, పిడిచేటి శ్రీనివాస్, బోనగిరి భాను, ఎర్రోళ్ల ప్రశాంత్, పిడిచేటి రాజు, కాంగ్రెస్ నాయకులు కర్రోళ్ల స్వామి రాజు, కర్రె రవి,ఇంకొల్ల రాజయ్య, ఎర్రోళ్ల ప్రశాంత్, కర్రె నవీన్, కర్రె మహేష్, చెవుల శ్రీకాంత్, పొట్టోళ్ల మల్లయ్య, కర్రె మహి, కర్రె పర్శరాములు, చిన్న మల్లయ్య, దయాకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, కల్లూరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి బాలనర్సయ్య పాల్గొన్నారు.





వలస కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

డీసీఎల్‌కు సీఐటీయూ ఫిర్యాదు



నవతెలంగాణ-సంగారెడ్డి

వలస కార్మికుల చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, అమలు చేయని యజమాను లపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో డీసీఎల్ రవీందర్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో వలస కార్మికుల చట్టం 1979ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికులకు ఎలాంటి రక్షణ లేదన్నారు. ఈ చట్టాన్ని జిల్లాలో అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ చట్టాన్ని అమలు చేయని పరిశ్రమలు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం ప్రకారం వలస కార్మికులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాల న్నారు. వలస కార్మికుల పేర్లను రిజిస్ట్రార్ దగ్గర నమోదు చేయించాలన్నారు. వలస కార్మికుల సమాచారం మొత్తం యజమాని, కాంట్రాక్టర్, లేబర్ అధికారి దగ్గర ఉండాలని చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. వలస కార్మికులకు వేతనాలు బ్యాంకుల ద్వారా చెల్లించాలని, ఆరోగ్యానికి సంబంధించిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చట్టం స్పష్టంగా చెబుతుందన్నారు. వలస కార్మికులకు రక్షణ, మంచినీరు, క్యాంటీన్, టాయిలెట్స్, విశ్రాంతి గదుల సదుపాయం కల్పించాలని కోరారు. ఇందులో ఏ ఒక్కటీ బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లి ప్రాంతాలలో అమలు చేయడం లేదన్నారు. వలస కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలు కావట్లేదన్నారు. ఈఎస్ఐ , పిఎఫ్ , బోనస్, యూనిఫామ్ లేవన్నారు. ప్రమాదాలు జరిగితే ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మిక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వసతులు.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రూ.3 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 14 అదనపు తరగతులు, క్యాంటీన్ గదులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివద్ధి కోసం నిధులు కేటాయించాలని గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యాన్ని కోరిన వెంటనే.. పరిశ్రమ సిఎస్ ఆర్ హెడ్ రఘురామన్ స్పందించి మూడు కోట్ల 20 లక్షల నిధులతో ఆధునిక వసతులతో గదులు, ఫర్నిచర్, ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక స్కావెంజర్, ఒక అటెండర్ ను నియమించడం పట్ల కతజ్ఞతలు తెలిపారు. మన ఊరు మనబడి పథకం ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులతో పాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. .నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. కేజీ నుండి పీజీ వరకు సొంత భవనాలలో ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేయడంతో పాటు ఏడు కోట్ల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామన్నారు. వీటితోపాటు నిరుపేద విద్యార్థుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశ్యామన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యను అభ్యసించి పటాన్‌చెరుకి జాతీయస్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని అభిలాషించారు. సమాజ సేవలో పరిశ్రమల యాజమాన్యాలు మరింత ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర రావు, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రఘురామన్, మండల విద్యాధికారి రాథోడ్,నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ఉపాధ్యాయులు, పట్టణ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్లపై గుంతలు పూడ్చివేత

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో రోడ్లపై ఏర్పడ్డ గుంతలను కో ఆపరేటివ్ సొసైటి జిల్లా డైరెక్టర్ ఆలేటి యాదగిరి, కార్యదర్శి తిప్పని మహేందర్ పూడ్చివేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్న సందర్భంగా గతంలో మిషన్ భగీరథలో గ్రామంలోని సిసి రోడ్లు వేసేందుకు బీటీ రోడ్లను తవ్వి నిర్లక్ష్యంగా వదిలేయడంతో వర్షాకాలంలో గుంతలుగా ఏర్పడ్డాయని తాత్కాలికంగా గుంతలలో మట్టి పోసినట్లు ఆయన తెలిపారు. వర్షపు నీరుతో రోడ్లు గుంతలుగా ఏర్పడడంతో గ్రామ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. వార్డు సభ్యులు సరస్వతి రవీందర్, యాదగిరి, సాయి, తదితరులు పాల్గొన్నారు.



అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పాలి టీ పరిధిలోని అసంపూ ర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో రాజీవ్ పార్కును, డంపింగ్ యార్డ్, ప్రేజ్ఞాపూర్ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, గజ్వెల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్తి లో ఉన్న పనులను వెంటనే వారం రోజుల్లో పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని వారు కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషి చేస్తున్నారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, స్థానిక కౌన్సిలర్లు పంబాల అర్చన శివ కుమార్, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, కమిషనర్ . విద్యాధర్, ఇంజనీరింగ్‌లు కిష్టన్న, మేనేజర్ బాలకృష్ణ, సూపెర్వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల ఫౌండేషన్ చైర్మన్‌కు నివాళి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు మృతి తీరనిలోటని సిద్దిపేట శ్రీ చైతన్య బ్రాంచ్ ఉపాధ్యాయ బృందం అన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ శనివారం సిద్దిపేటలో శ్రీ చైతన్య బ్రాంచ్ సిబిఎస్ రంగాదం పల్లి పాఠశాలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆధ్యాపక బృందం విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి,ఉపాధ్యాయుల బృందం రాజేంద్రప్రసాద్, రాము, హనుమాన్, అశోక్, మహాలక్ష్మి, సరిత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్గపట్టుకోవాల్సిందేనా?

మరుగుదొడ్లు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ.. అందుకు అనుగుణంగా మూత్రశాల సంఖ్య లేకపోవడంతో ఆరు బయటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈ సమస్య ను బయటికి చెప్పుకోలేక బాలికలు సతమతమవుతున్నారు. గతంలో ఉన్న మూత్రశాలలను మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించనున్న భవనానికి అడ్డుగా ఉండడంతో తొలగించారు. వాటిని తిరిగి నిర్మించకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. స్థానిక ఉపాధ్యాయులు తలుపులతో అడ్డుగా ఏర్పాటు చేసిన నిర్మాణాలే విద్యార్థులకు మరుగుదొడ్లు అయ్యాయి.

మంత్రి కృషితో జహీరాబాద్‌లో అభివృద్ధి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కృషితో జహీరాబాద్‌లో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చకచకా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శనివారం జహీరాబాద్ మండలంలోని బుచినెల్లి గ్రామంలో రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ ప్రత్యేక నిధులతో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు, మురుగునీటి కాలువలు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రాములు యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాజుద్దీన్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ మచ్చేందర్, నాయకులు ఢిల్లీ వసంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు అబ్బాస్ మియా తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ రవీందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం అమీన్పూర్ మండ లంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాల న్నారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవా లన్నారు. చెరువులు కుంటలు, కబ్జా కాకుండా ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ దశరథ్ పాల్గొన్నారు.



భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

మండలంలోని చింతలపల్లిలో గల సర్వే నెంబర్ 582/2 లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ అధ్వర్యంలో డీఆర్‌ఓ నగేష్‌కి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద్భంగా జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు భూములు ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. కనీసం ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదన్నారు. కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం చింతల్ పల్లి ప్రజలు పాల్గొన్నారు.



ఫలహారం బండ్ల ఊరేగింపులో ఎమ్మెల్యే

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



రూ.2.50లక్షల ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని పల్లుతాండా గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ కిషన్ నాయక్ కుమారుడు నగేష్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతనికి అత్యవసర చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000 ఎల్వోసీ మంజూరు కాగా.. శనివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సిర్గాపూర్ ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రుబీనా నజీబ్, ఎంపీపీ తనయులు కర్ర రమేష్ చౌహాన్, సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.



ఈటల రాజేందర్‌ను కలిసిన దయాకర్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ తెలంగాణ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ చైర్మెన్, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు, హైకోరుట న్యాయవాది కే.దయాకర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్‌ను శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనకు ప్రజలు చరమ గీత పాడే సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, గోపాల్, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-మునిపల్లి



పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని మునిపల్లి మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ శివజ్యోతి అన్నారు. గ్రామానికి చెందిన సామాజిక సేవకులు మంజీర రైతు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీంరాజ్ సహకారంతో పాఠశాల ప్రహరీ గోడ మరమ్మత్తు మరియు నూతన గేటు నిర్మాణ పనులకు శనివారం దాత తుమ్మలపల్లి పృథ్వీరాజ్‌తో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శివ జ్యోతి మాట్లాడు తూ.. పాఠశాలకు పూర్వ వైభవం తేవడంలో పృథ్వీరాజ్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో, దాత తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఉప సర్పంచ్ రాజు స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ అంగన్వాడి కార్యకర్త శివలీల గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

భావి తరాలకు స్వచ్ఛ వాయువులను అందించాలి

- ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి
- సంగారెడ్డిని హరితజిల్లాగా రూపొందించడంలో భాగస్వాములవ్వాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాను హరితజిల్లాగా రూపొందించడంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023-24 సంవత్సరం హరితహారం లక్ష్యాల పురోగతి పై వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్‌హెచ్ ఎఐ, తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాను హరిత జిల్లాగా చేయాలని, అందుకు ఆయా అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛ వాయువులను అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలు, నాటిన మొక్కల వివరాలను ఆరా తీశారు. టార్గెట్ మేరకు మొక్కలు నాటాలన్నారు. విద్యాశాఖకు అదనంగా లక్ష్యాన్ని కేటాయించాలని డిఆర్డిఓ కు సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో మొక్కలు నాటాలన్నారు. ప్రతీ హాస్టల్లో, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో వేయి మొక్కల చొప్పున నాటాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత సంక్షేమ అధికారులు, ఆర్‌సిఓలకు సూచించారు. ప్రభుత్వ భవనాలు ఉన్న అన్ని శాఖలు వంద శాతం మొక్కలు పెట్టాల ని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో అన్ని పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్, స్థలాల్లో మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్లకు, లేఅవుట్స్ ఉన్న అన్నిచోట్ల మొక్కలు పెట్టించాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల్లోని రోడ్ల కిరువైపులా మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్‌కు చర్యలు చేపట్టాలని డీపీఓ, డీఆర్‌డీఓకు సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎంపీవో, ఏపీవోలు సమన్వయంతో ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ ఎఐపీడి రాజేష్, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్‌సీఓలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ-వట్‌పల్లి, పుల్కల్

ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ స్వగ్రామమైన పోతులబొగుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సంగిశెట్టి, పుల్కల్ మండలంలోని ఎస్ ఇటిక్యాల గ్రామానికి చెందిన సుమారు 60 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ సంగిశెట్టి మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని సేవ చేసినప్పటికీ పార్టీలో తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఒంటెద్దు పోకడలతో కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్నారు. చాడీలు చెప్పే వ్యక్తులను నమ్మి చులకనగా చూడడం వల్లనే పార్టీని వీడుతున్నట్టు చెప్పారు. కేసీఆర్ ఆలోచన విధానంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అభివృద్ధి పనుల్లో ముందడుగు వేస్తుండడంతో ఈ పార్టీలో చేరినట్టు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన అందోల్ గడ్డపై మరో మారు బీఆర్ఎస్ జెండానే ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పుల్కల్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, ఎస్ ఇటిక్యాల సర్పంచ్ రాధయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓవైపు కూల్చివేతలు.. మరోవైపు క్రమబద్ధీకరణకు విచారణలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

59 జీవో ప్రకారం నిర్ణీత డబ్బులు చెల్లించని వారి ఇండ్లను అధికారులు ఓవైపు కూల్చివేస్తుండగా.. మరోవైపు ఇండ్ల క్రమబద్ధీకరణ కోసం అధికారులు బృందంగా ఏర్పడి సమగ్ర విచారణ జరుపుతున్న ఘటన బొల్లారం మున్సిపాలిటీలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో కొన్నేండ్లుగా ఇండ్లు నిర్మించుకుని జీవిస్తున్న నిరుపేదలు.. గతం లో 59 జీవో కింద తమ ఇండ్లను క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. విచారణ జరిపిన అధికా రులు మార్కెట్ విలువను నిర్ణయిస్తూ రుసుం చెల్లించాలని తాఖీదులు ఇచ్చారు. అయితే నిరుపేదలు రుసుం చెల్లించక పోవ డంతో.. రెవెన్యూ అధికారులు శనివారం పోలీసు బందో బస్తు మధ్య పలు ఇండను కూల్చివేశారు. 400 గజాలకు రూ.25 లక్షల పైన రుసుం చెల్లించాలంటే.. నిరుపేదలైన తాము ఎక్కడి నుంచి తీసుకు రావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 59 జీవో కింద క్రమబద్ధీకరించే దుకు బొల్లారంలోని పలు కాలనీల్లో గత వారం రోజు లుగా అధికారులు బృందాలుగా ఏర్పడి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

నిరుపేదలు ఇండ్లను కూల్చివేస్తే చూస్తూ ఊరుకోం : ఆనంద్ కృష్ణారెడ్డి

59 జీవో పేరుతో నిరుపేదల ఇండ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోబోమని బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. శనివారం గాంధీనగర్లో రెవెన్యూ అధికారులు కూల్చివేస్తున్న ఇళ్ళ వద్దకు చేరుకొని కార్యకర్తలతో కలిసి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2016లో 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకుని డబ్బులు కట్టిన వారికి ఇంతవరకు క్రమబద్ధీకరించలేదని.. అలాంటిది ఇప్పుడు రుసుము కట్టలేదనే ఉద్దేశంతో నిరుపేదలు ఇళ్లను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి, శివ, అరుణ్ కుమార్, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణవేణి' పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పట్టణం శాంతినగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో బోనాల పండుగను శనివారం ఘనంగా జరిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ దీపా దేవానంద గౌడ్ బోనాల పండుగను ఉపాధ్యాయుల, విద్యార్థుల కోలహల మధ్య ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు బోనాల పండుగలో ఆనందంగా పాల్గొన్నారు. మేళ తాళాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనం సమర్పించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని ప్రిన్సిపల్ దీపా దేవానంద్ గౌడ్ అమ్మవా రిని కోరుకున్నారు. అదేవిధంగా బాలికలు పట్టు బట్టలతో, బాలురు పట్టు పంచెలతో, కొంతమంది విద్యార్థులు పోతురాజు వేషధారణతో ఎంతో అందంగా కనిపించారు. ఆలయ ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ సందర ్భంగా ప్రిన్సిపాల్ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల టీచర్ల ధర్నాను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-హత్నూర, కొండాపూర్

అన్ని సొసైటీల్లో పనిచేస్తున్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపు(సోమవారం) సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను, అలాగే ఆగస్టు 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో హత్నూర మండలంలోని రెండు గురుకుల పాఠశాల/కళాశాలలను శనివారం సందర్శించి.. ధర్నా కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.సాయి తేజ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో వారు మాట్లాడుతూ.. అన్ని మేనేజ్మెంట్లలో ఉన్న గురుకులాల టీచర్లకు పారిటీ ఆఫ్ స్కేల్స్ ఇవ్వాలని, కేర్ టేకర్స్‌ను, డిప్యూటీ వార్డెన్‌లను నియమి ంచాలని మరియు హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాం డ్ చేశారు. సమస్యల పరిష్కారానికి నిర్వహించే ధర్నాలో వ గురుకుల ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో ధర్నాలో పాల్గొనా లన్నారు. ఈ కార్యక్రమాల్లో హత్నూరలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శుల ు రామరాజు, భీమావు, గురుకుల పాఠశాల ఉపాధ్యా యులు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, హరి, కొండాపూర్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఖైరతలీ,రాజు, అంజయ్య, టిర్జా, పవన్, కృష్ణయ్య,శ్రీనివాస్, జైనోధిన్‌తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రెండో విడత గొర్రెల యూనిట్ల పంపిణీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొట్టమొదటిసారిగా గొల్ల కురుమల ఆర్థిక స్వావలంభన కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ బండ్లగూడలో 12 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 20 మేకలు ఒక పొట్టేలుతో కూడిన యూనిట్ ధర ఒక లక్ష 75 వేలు కాగా సభ్యుడు రూ.43,750 చెల్లిస్తే, ప్రభుత్వం లక్షా 31 వేల 350 రూపాయల సబ్సిడీ చెల్లి స్తోందన్నారు. ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, పశువైద్యాధికారి వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతులు అధైర్య పడొద్దు

- బకాయి బిల్లులు ఇప్పించేలా కృషి చేస్తున్నాం
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని చెరుకు రైతులెవరూ అధైర్య పడొద్దని.. పరిశ్రమలు బాకీ ఉన్న బిల్లులను మొత్తం ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివ కుమార్‌తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడారు. ట్రైడెంట్ చెరుకు పరిశ్రమ గతేడాది రైతులకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులను ఇప్పించడానికి ప్రభుత్వం నుంచి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చామన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో గత రెండు నెలల నుండి పరిశ్రమ యజమాన్యంపై రకరకాల వత్తిళ్లు తీసుకువచ్చినప్పటికీ యజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికే పరిశ్రమకు ఆర్ఆర్ ఆక్ట్ కింద రెండు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతి లేనిది పరిశ్రమ నుంచి ఒక పుల్లను కూడా తీసుకుపోయే అధికారం యజమాన్యానికి లేదన్నారు. ఇప్పటికే మంత్రి సమక్షంలో, క్రేన్ కమిషనర్, జిల్లా కలెక్టర్, సిడిసి, డిసిఎంఎస్ అధికారుల ఆధ్వర్యంలో చర్చలు జరిపి యజమాన్యంపై ఒత్తిడి తెచ్చామన్నారు. దీంతో పరిశ్రమ యజమాన్యం డబ్బులు మొత్తం చెల్లించడంతో పాటు.. ఈ యేడు కూడా గానుగ ఆడిస్తామని ఒప్పుకుందని తెలిపారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రభుత్వ పరంగా రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఢిల్లీ వసంత్, రవీందర్, పెంటారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, రాములు యాదవ్, బాబి, మోహియోద్దీన్, బండి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట ఎగుమతి ప్రమాణాలపై అవగాహన

నవతెలంగాణ-జహీరాబాద్



ఉద్యాన పంటలైన ఆలుగడ్డ, బొప్పాయి పంట సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, ఎగుమతి ప్రమాణాలపై ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా కోల్డ్ స్పేస్ ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సహకారంతో జహీరాబాద్ మున్సిపల్ పరిధి రంజోల్ రైతు వేదికలో శనివారం రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోల్డ్ స్పేస్ ఆగ్రోటెక్ ప్రతినిధి నర్సింగరాజు మాట్లాడుతూ.. అరటి, ఆలుగడ్డ పంట ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని ముందస్తుగానే రైతులతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. తమ వద్ద సరైన నాణ్యతా ప్రమాణా లతో పంటలు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోర్‌లు ఉన్నాయన్నారు. అలాగే తమతో అవగాహనా ఒప్పందం చేసుకున్న రైతుల అరటి, ఆలుగడ్డ పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేసి.. రైతులకు సరైన లాభాలు ఇచ్చే విధంగా సహకరిస్తామన్నారు. ఉద్యానవన శాఖ అధికారి అనుష రెడ్డి మాట్లాడుతూ.. పై ప్రమాణాలు పాటించేలాగా శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇప్పించుటకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. అనంతరం జహీరాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. రైతు వేదికల్లో ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పద్ధతులు రైతులకు కావాల్సిన సహకారం అందించుటకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని.. తమ సహకారం అందిస్తామన్నారు. అదేవిధంగా అందరూ రైతుబీమా చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న సాగు వివరాలను వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కోల్డ్ స్పేస్ ఆగ్రోటెక్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు నరసింహారాజు, సంజీవరెడ్డి, కనకరాజు, రైతులు సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్, రాములు, నల్ల నాగిరెడ్డి, అశోక్ యాదవ్, దేవదానం మల్లేశం పాల్గొన్నారు.

విలేజ్ బస్ ఆఫీసర్స్‌కు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, వీసీ అండ్ ఎం.డి సజ్జనార్ ఆదేశాలతో మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ యస్. సుదర్శన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నాలుగు రోజులు పాటు విలేజ్ బస్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మెదక్ రీజియన్‌లో 147 విలేజ్ బస్ ఆఫీసర్స్ పాల్గొనగా, రీజియన్‌లో డిపోల వారీగా మెదక్ -29, నారాయణఖేడ్-32, నర్సాపూర్-11, సంగారెడ్డి-21, సిద్దిపేట- 13, జహీరాబాద్-21,గజ్వేల్ ప్రజ్ఞాపూర్-9 దుబ్బాక-11 విలేజ్ బస్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీకి, గ్రామాలకు మధ్య ఉన్న ఆత్మీయ సంబంధాన్ని తెలిపారు. ఆర్టీసీకి సంబందించిన బస్ సేవలు, బస్ పాస్ సేవలు, రాయితీతో కూడిన మార్కెటింగ్ స్కీమ్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సంస్థ ఆదాయంతో పాటు ఇమేజ్‌ను మరింత పెంచడంలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే సంస్థలో మెదక్ రీజియన్‌ని ముందంజలో ఉంచాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రముఖ మార్కెటింగ్ నిపుణులు, శిక్షకుల ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ దైవదీనం, సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్, ఇతర డిపో మేనేజర్స్ పాల్గొని.. శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

'పాత పెన్షన్' సాధనకు ఉద్యోగులంతా ఐక్యం కావాలి

నవతెలంగాణ-మునిపల్లి



పాత పెన్షన్ సాధన కోసం ఉద్యోగులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర కాంట్రి బ్యూషన్ పెన్షన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాంచందర్ పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దచెల్మెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను శనివా రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లా డుతూ.. ఈ యాత్ర జూలై 29వ తేదీన సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దచెల్మడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపురం దుర్గయ్య, సంఘం సభ్యులు మల్లేశం, అంజయ్య, ప్రదీప్ కుమార్, రేణుక కిష్టయ్య విజయభాస్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సంచార జాతుల సంఘం జిల్లా కమిటీ నియామకం




నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ సంచార జాతుల సంఘం రాష్ట్రాధ్యక్షులు ఒంటెద్దు నరేంద్ర, ప్రధాన కార్యదర్శి వెన్నెల నాగరాజు, కార్యని ర్వాహక అధ్యక్షులు జెల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఆ సంఘం సంగారెడ్డి జిల్లా హడహక్ కమిటీని వేశారు. కాగా సంగారెడ్డి జిల్లా సంచార జాతుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎం.వినోద్ కుమార్, కో కన్వీనర్లుగా ఎం. శ్రీధర్, మోహన్ బాబు, గోపి, దుర్గ ప్రసాద్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంచార జాతుల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.



తెలంగాణ సాధన కోసం పోరాడిన వ్యక్తి కొండ లక్ష్మణ్

నవతెలంగాణ- చేగుంట



బడుగు బలహీన వర్గాల కోసం, తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఏకైక వ్యక్తి పద్మశాలి ముద్దుబిడ్డ కొండ బాపూజీ లక్ష్మణ్ అని మెదక్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారాం, మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో శనివారం ఈ నెల 18వ తేదీన, మెదక్ పట్టణ కేంద్రం ఐసీఐసీఐ బ్యాంకు దగ్గర ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ జరిగే కార్యక్రమం కరపత్రాన్ని పద్మశాలి సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ విద్యాభ్యాసం పూర్తి చేశారని, తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. అటువంటి ముద్దుబిడ్డ మా పద్మశాలి కులంలో పుట్టడం ఎంతో గర్విస్తున్నామని, ఈ నెల 18వ తేదీన విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు కర్రే రవి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటి, మధుసూదన్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

భీంరావుపల్లిలో హరిత హారం, ఇంటింటికీ మొక్కల పెంపకం

నవతెలంగాణ-నార్సింగి



హరితహారంలో భాగంగా నార్సింగి మండలం భీంరావుపల్లిలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ అధ్యక్షతన ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో ప్రతి ఇంట్లో మొక్కలు నాటుతూ అందరూ పాలుపంచుకోవాలన్నారు. చెట్లు పెంచడం వల్ల ప్రకృతికి తద్వారా మనకు ఎంతో లాభం కలుగుతుందని, చెట్లు పెంచడం వల్ల వర్షాలు సకాలంలో పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మతో పాటు ఉప సర్పంచ్ ఇస్తారీ, పంచాయితీ కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యుడు బోయినీ భూషణం, గ్రామ నాయకులు దాస్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ - నార్సింగి



గత నెలలో నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం శిథలావస్థకు చేరుకుందని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపిన కారణంగా ప్రాథమిక పాఠశాలను ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలకు తరలించారు. శిధిలమైన భవనం స్థానంలో నూతన పాఠశాల భావన నిర్మాణం పనులు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఎస్.ఎమ్.సీ చైర్మన్ కోనేరు వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ పాఠశాలను మన ఊరు మన బడిలో ఎంపిక చేసినందుకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా మంత్రి హరీష్ రావు, జిల్లా జెడ్.పీ.టీ.సీ చైర్మన్ హేమలత గౌడ్ లకు మన ఊరు మన బడి కార్యక్రమం లో పాఠశాలను ఎంపిక చేసేందుకు కృషి చేసిన నార్సింగి జెడ్.పీ.టీ.సీ బానపురం కృష్ణా రెడ్డి పాఠశాల విద్యార్థుల తరపున, సిబ్బంది తరపున, విద్యార్థుల తల్లిదండ్రులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. తాము ఎల్లప్పుడు కృష్ణా రెడ్డి కి రుణ పడి ఉంటామని ఈ సందర్భంగా ఎస్.ఎమ్.సి చైర్మన్ కోనేరు వేణు అన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ సూచించారు శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ అధ్యక్షతన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని సూచించారు. మండల ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ సర్పంచ్ చిట్కుల్ మైపాల్ రెడ్డి డాక్టర్ జ్యోష్న, వైద్య అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వికాస్ అన్నారు. శనివారం పెద్ద శరరంపేట లోని పీహెచ్సీలో నిర్వహించిన ఆరోగ్య సమితి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని ఆయన సూచించారు. గ్రామాలలో పి హెచ్ సి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్ పీహెచ్సీ సిబ్బంది రమణబాయి సాయిలు వెంకటేశం పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లలో సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల పరిధిలోని నార్ల పూర్ అంగన్వాడి 2వ సెంటర్‌లో శనివారం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7 నెలల గర్భిణీ స్త్రీలకు సీమంతాలతోపాటు ఐదు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరసేనారెడ్డి, ఉప సర్పంచ్ సంజీవు, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు శిరీష, విజయ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.


గీత స్కూల్లో ఘనంగా ఆషాడమాస బోనాల సంబరాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని గీత స్కూల్లో ఆషాడ మాస బోనాల సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు శనివారం బోనాల వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు వేప కొమ్మలు పసుపు, కడితో అలంకరించిన బోనాలను తలపై పెట్టుకున్న విద్యార్థినిలు పోతరాజుల విన్యాసాలతో వెంట రాగా డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా బయలుదేరడం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణంలో కలియ తిరుగుతూ బోనాల సంబరాలను అత్యంత వేడుకగా నిర్వహించుకున్నారు. పోతరాజుల వేషధారణలో విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థిని లోహిత భవిష్యవాణిని వినిపించారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగ ప్రజలందరికీ సుఖశాంతులను అందించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పి ఉష పాఠశాల డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బి రాఘవేందర్ గౌడ్ డైరెక్టర్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకట కృష్ణారావు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

బీజేపీ గ్రామ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా



నవతెలంగాణ-నార్సింగి : మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ ఉపాధ్యక్షులు సిహెచ్ నర్సింలు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు బీజేపీ నార్సింగి మండలాధ్యక్షుడు గుర్రాల మహంకాళిని ఆయన ఇంటి వద్ద కలిసి నర్సింలు రాజీనామా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి బీజేపీకి కట్టుబడి ఉన్నా సీనియర్ నాయకులను పట్టించుకోవటం లేదన్నారు. ఇటీవల పార్టీలోకి వచ్చిన వ్యక్తులు ఒంటెద్దు పోకడలకు పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాగే కొనసాగితే పార్టీలో ఏ ఒక్క సీనియర్ నాయకుడు కూడా పనిచేయరన్నారు. ఇప్పటికైనా అధిష్టానం, ఎమ్మెల్యే రఘునందన్ రావు చొరవ తీసుకొని సీనియర్ నాయకులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాగే కొనసాగితే తాను బీజేపీకి కూడా రాజీనామా చేయాల్సి వస్తుందని ఆయన తన ఆవేదనను వ్యక్తపరిచారు.

మెదక్ మున్సిపాలిటీకి రూ. 20 కోట్లు మంజూరు

నవతెలంగాణ-మెదక్ : మెదక్ పట్టణములో వివిధ అభివృద్ధి పనులు చేపట్టెందుకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మెదక్ పురపాలక సంఘానికి రూ. 20 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తెలిపారు. మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి పనుల గురించి రూ. 20 కోట్ల నిధులు మంజూరు చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బోనాల ఉత్సవాలకు గడికోట ముస్తాబు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్ : ఆషాడ మాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని గడికోట మహాకాళి దుర్గామాత ఆలయం గడికోట ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. గడికోట ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి, మెట్లను తదితర ప్రాంతాలను శుభ్రం చేశారు. అమ్మవారికి సమర్పించే తొట్టెలను ప్రత్యేకంగా తయారు చేశారు. ఉదయం 9 గంటలకు శ్రీ సరస్వతి శిశు మందిర్ నుంచి గడికోట వరకు అమ్మవారి చిత్రపటం తోటలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆదివారం శిశుమందిర్ నుంచి గడికోట అమ్మవారి దేవాలయానికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ దీపాలను సైతం ఏర్పాటు చేశారు.

ప్రయాణికుల ఇక్కట్లు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నార్సింగి









జాతీయ రహదారి 44కు ఇరువైపులా విస్తరించిన నార్సింగి మండలం నుంచి ప్రయాణించాలంటే ప్రయాణికులు నిత్యం నరకం అనుభవించాల్సిందే. మండల కేంద్రం నుంచి రోజూ వందల సంఖ్యలో కార్మికులు, విద్యార్థులు ప్రయాణాలు చేస్తారు. బస్ కోసం వేచి చూస్తున్న వారికి ఎండ ఎంత మండిపోతున్నా నిలువ నీడ ఉండదు. వర్షం పడితే తడవాల్సిందే. కారణం అవసరం ఉన్న చోట కాకుండా ఊరి అవతల అర కిలోమీటర్ దూరంలో సర్వీసు రోడ్డుపై బస్ షెల్టర్ ను నిర్మించడం. ఊరికి దూరంగా ఉండడం వలన బస్ షెల్టర్‌లు మందు బాబులకు అడ్డాగా మారాయి. ఇక వృద్ధులకు, మహిళా ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. ప్రయాణికుల బాధలు చూసి బీ.ఆర్.ఎస్ పట్టణ జనరల్ సెక్రెటరీ, మాజీ టెలికాం బోర్డ్ సభ్యుడు, న్యాయవాది అంచనూరి రాజేష్ పెద్ద మనస్సుతో కూర్చోవడానికి ఇటు వైపు అటు వైపు సిమెంటు బెంచీలు వేసినందువల్ల కనీసం కూర్చోవడానికైనా వీలపుతుంది, అంతకు మునుపు మహిళలైనా, ముసలి వాళ్ళు అయినా బస్ వచ్చే వరకు గంటల తరబడి నిలబడాల్సిందే. ఎండకు మాడి, వానకు తడిసి బస్ కోసం వేచి ఉన్నా అన్ని డిపోల బస్సులు నార్సింగిలో ఆగవు. మూడు నాలుగు డిపోల బస్సులు మాత్రమే నిలిచి ప్రయాణికులను ఎక్కించుకుంటాయి. వేరే డిపోల బస్సులు నిలిపినా డబ్బులు అదనంగా చెల్లించి ఇటు హైదరాబాదు వైపు ప్రయాణించే వారు రామాయంపేట నుంచి, నిజామాబాదు వైపు ప్రయాణించే వారు చేగుంట నుంచి టికెట్టు తీసుకావాల్సిందే.

కారణం ఆయా బస్సులలో నార్సింగి స్టేజీ టికెట్టు లేకపోవడం. హైదరాబాద్ వైపు నుంచి నిజామాబాద్ వైపు నుంచి నార్సింగి రావాలన్నా అన్ని బస్సులకు స్టాప్ లేనందువల్ల ఇబ్బంది పడాల్సి వస్తుంది. యువకులు బస్సులు నిలపక పోవడంతో ప్రైవేటు వాహనాలలో ప్రయాణించాల్సి వస్తుందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఒక్క నార్సింగి మండల కేంద్రంలోనే ఏడు వేల పై చిలుకు ఓట్లు ఉన్నా, జనాభా అధికంగా ఉన్నా సమస్యను పరిష్కరించే నాథుడే లేడని వాపోతున్నారు. మండలం ఏర్పడిన కొత్తలో బస్ స్టాండ్ నిర్మాణం జరుగుతుందని చెప్పారని, అవి వట్టి మాటలుగానే మిగిలి పోయాయంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అన్ని డిపోల బస్సులు నిలిపే విధంగా చేయాలని, అలాగే బస్ షెల్టర్ నిర్మించాలని, తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాల్సి వస్తుంది



ఎండీ. హాయతుల్లా, కార్మికుడు, నర్సంపల్లి

హైదరాబాద్‌లో పని చేస్తుండడం వలన రోజూ ప్రయాణించాల్సి ఉంటుంది. బస్ కోసం వేచి ఉండాలంటే బస్ షెల్టర్ లేని కారణంగా ఇబ్బంది అవుతుంది. బస్సులు కూడా అన్నీ ఆగవు, సమయానికి రావు. అందువల్ల ఒక్కోసారి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. జాతీయ రహదారి కావడం వలన ప్రమాదాలు సాధారణంగా జరుగుతూ ఉంటాయి. ఒక వేళ ఏమైనా జరగ రానిది జరిగితే ఎవరు బాధ్యులు. అధికారులు, నాయకులు నార్సింగిలో అన్ని బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుని సమస్యను వెంటనే పరిష్కరించాలి.

అన్ని బస్సులు ఆగవు



కుమ్మరి అరుణ్ కుమార్, కార్మికుడు,

మేడ్చల్‌లో ప్లంబర్‌గా పని చేస్తాను. తెల్లవారు జామున వెళ్తే గాని సమయానికి చేరుకోలేను. తొందరగా బయలు దేరినా అన్ని బస్సులు ఆగవు, నిలిపిన కొన్ని బస్సులలో నార్సింగి నుంచి కాక రామాయంపేట నుంచి టికెట్ కొడతారు, దీని వల్ల నా జేబుకు చిల్లు పడుతుంది. మండల కేంద్రం అయినా, జాతీయ రహదారిపై ఉన్నా సరైన ప్రయాణ సౌకర్యాలు లేవు. అధికారులు ఇకనైనా మా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అన్ని బస్సులు ఆగే విధంగా, నార్సింగి నుంచి టికెట్టు కొట్టే విధంగా చర్యలు తీసుకోవాలి.

బస్సుల కోసం పరుగెత్తాల్సి వస్తుంది



ఎండీ. అహ్మద్, శేరిపల్లి,

రోజు నార్సింగి నుంచి పనికి పోతాను. బస్ షెల్టర్ లేకపోవడంతో రోడ్డు వెనుక ఉన్న భవనాల గోడల చాటున నీడకు నిలబడి బస్ వచ్చినప్పుడు పరిగెత్తుకుంటు వచ్చి ఎక్కాల్సి వస్తుంది. ఇప్పుడు వర్షా కాలం మొదలైంది. వర్షం పడితే తడవకుండా ఉండాలంటే సాధ్య పడదు, వర్షానికి తడవాల్సిందే. తడి బట్టలతో ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఆరోగ్యం గురించి భయం వేస్తుంది. అధికారులు నార్సింగిలో వెంటనే బస్ షెల్టర్ నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

పంచాయతీ కార్మికుల బిక్షాటన









నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె 10వ రోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు ఇంటింటికి తిరిగి బిక్షాటన చేశారు ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ పది రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : పంచాయితీ కార్మికుల సమ్మె శుక్రవారం పదో రోజుకు చేరింది. నార్సింగి మండల పంచాయితీ కార్మికులు సమ్మె లో భాగంగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను చిన్న చూపు చూడడం సమంజసం కాదని, పది రోజుల నుంచి సమ్మె చేస్తున్నా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిశీలించడం లేదని వాపోయారు. ఎన్ని సంవత్సరాల నుంచి పనులు పారిశుధ్య పనులు చేస్తున్నా తమకు ఉద్యోగ భద్రత కల్పించక పోవడం బాధాకరమన్నారు. తమకు 11వ పీ.ఆర్సీ లో నిర్ణయించిన విధంగా బేసిక్ జీతం రూ.19 వేలు ఇవ్వాలని, జీ.ఓ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600లు ఇవ్వాలని, పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ ఇవ్వాలని, ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్లకు, డ్రైవర్లకు, కరోబార్ , బిల్ కలెక్టర్లకు రూ.19,500ల జీతం ఇవ్వాలని, జీ.ఓ 51 ను రద్దు చేసి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రావాల్సిన హక్కులనే అడుగుతున్నామన్నారు. చాలీ చాలని జీతాలతో పూట గడవడం కష్టంగా మారిందని, సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమ్మెకు దిగామని, అయినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతోనే నిరసనగా తాము భిక్షాటన చేస్తూ తమ నిరసన తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భిక్షాటనలో నార్సింగి మండల సీఐటీయూ అధ్యక్షుడు నారాయణతో పాటు నార్సింగి గ్రామ పంచాయితీ కార్మికులు మండలంలోని వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె 10వ రోజులో భాగంగా శనివారం షాపులు, కూరగాయల మార్కెట్ల వద్ద పంచాయతీ కార్మికులు బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. పంచాయితీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం గత 10 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఎన్నో సార్లు ప్రభుత్వాన్ని కోరినా తమ గోడు వినిపించుకోలేదు. సఫాయి కార్మికుల జీతాలు జీతాలు పెంచాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత తప్పనిసరిగా ఉండాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఈ సమ్మె తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ పంచాయతీ సఫాయి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, గ్రామాలను చెత్తాచెదారం లేకుండా అందంగా, సుందరంగా తీర్చి దిద్దుతున్న తమకు అన్యాయం చేస్తున్నారన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల నిరవధిక సమ్మె పదవ రోజు కొనసాగుతుంది. ఈ సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు బిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల నుంచి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. పదో రోజు సమ్మెలో బిక్షాటన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి, పారిశుద్ధ కార్మికులు ప్రవీణ్, మల్లేశం, బత్తుల రాములు, దేవుని రాజు, ఇందిరా, కుమార్, ఏసు, మైసయ్య శ్యామల, నరసవ్వ ఎల్లవ్వ, నాగవ్వ, రాజవ్వ , కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేటలో పంచాయతీ కార్మికులు శనివారం పేట ఎంపీడీవో కార్యాలయం దగ్గర అక్కడికి వచ్చిన ప్రజాప్రతినిధుల దగ్గర, పట్టణంలో బిక్షాటన చేస్తూ నిరసరన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారిని రెగ్యులరైజేషన్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బస్వరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పల్లెబోయిన రాములు చాకలి రాములు, సంగయ్య దాసు, సురేందర్, మల్లేశం, సాయిలు, లచ్చమ్మ, సత్యమ్మ, లూల్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే బలహీన వర్గాల అభ్యున్నతి

మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు యువత నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు గజ్వేల్ ఆత్మ గౌరవ యాత్రలో భాగంగా మనోహరాబాద్ మండలంలోని పాలాట రామాయపల్లి దండుపల్లి గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గృహ అవసర సిలిండర్‌ను రూ.500లకే పంపిణీ చేస్తామన్నారు. ఆసరా పింఛన్లను నాలుగువేలకు పెంచి అందజేస్తామని తెలిపారు రైతు డిక్లరేషన్‌లో భాగంగా ఇందిరమ్మ రైతు భరోసాను భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఎకరాకు రూ.15 వేలను ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12 వేలను అందజేస్తుందన్నారు పోడు భూములకు రైతులకు అసైన్ భూముల లబ్ధిదారులకు సహా అన్ని యాజమాన్య హక్కులతోపాటు ధరణి పోర్టల్‌ను రద్దుచేసి దాని స్థానంలో భూములకు రక్షణ కల్పించే విధంగా సరికొత్త రెవెన్యూ వ్యవస్థను తీసుకువస్తుందన్నారు. సిద్ధిపేట జిల్లా యువత నాయకురాలు ఆంక్ష రెడ్డి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మల్లారెడ్డి సంతోష్ పంతులు శశి భూషణ్ రెడ్డి గిరి అశోక్ లతోపాటు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

కుచారం నుంచి సికింద్రాబాద్ వరకు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



కూచారం గ్రామం నుండి సరైన బస్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజాన్ గౌడ్, మేడ్చల్ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు దాంతో డిపో మేనేజర్ సుధాకర్ స్పందించి శనివారం నుంచి బస్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు దీంతో పై చదువులకు వెళ్లే విద్యార్థులతో పాటు గ్రామస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేయడంతో పాటు డిపో మేనేజర్ సుధాకర్‌ను అసిస్టెంట్ మేనేజర్ రామారావులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెక్కిడి నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నాయిని అంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ నాయిని లక్ష్మీనరసింహులు గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి నరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వంగాల రమేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, కృష్ణ, సామెల్, రత్నం తో పాటు నేచర్ ఐకాన్ యువత గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదిహేను రోజులు కావస్తున్న అందని రేషన్ బియ్యం

నవ తెలంగాణ-రేగోడు : జులై 15వ తేది వచ్చినప్పటికీ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే బియ్యం ఇంకా రాకపోవడంతో రేషన్ కార్డుదారులు ప్రతిరోజు రేషన్ బియ్యం ఎప్పుడు వస్తాయని డీలర్లకు అడుగుతున్నారు. ఇంకా రాలేదని రేషన్ డీలర్లు అనడంతో ఇంటికి వస్తున్నామని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు. మండలానికి రేషన్ బియ్యం సరఫరా చేసే అధికారులు కూడా తమకేమీ పట్టనట్లు వ్యవరించడంతోనే ఆలస్యమవుతున్నాయని కార్డుదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి త్వరగా రేషన్ బియ్యం సరఫరా చేయించాలని కార్డుదారులు కోరుతున్నారు.

కాంగ్రెస్ భూములిస్తే బీఆర్ఎస్ లాక్కుంటుంది

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణం ఔరంగాబాద్ శివారులో దళిత కుటుంబానికి చెందిన రాపోలు సిద్ధిరాములు భూమిని ఫార్మసిస్టు వ్యాపారులకు కట్టబెట్టడంపై జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం కాంగ్రెస్ నేతలతో కలిసి బాధిత రైతుల కుటుంబాన్ని పరామర్శించి భూమి కేటాయింపుపై నిజ నిర్ధారణ చేశారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని భూమి కేటాయించిన వైనంపై స్పందించారు. దళితుల భూములను లాక్కోవడమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 35 గుంటల భూమితో బతుకుతున్న ఒక కుటుంబాన్ని వీధి పాలు జేసెందుకు మెదక్‌లోని ఫార్మా వ్యాపారులతో కలిసి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో ఫార్మా వ్యాపారులు కూడా ఆలోచించాలని కోరారు. నిరుపేదల భూములను సంపన్న వర్గాలకు కేటాయించే వ్యవహారాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాంలో దళితులకు భూమిని పంచి పెట్టారన్నారు. ఆ భూమిపై కన్నేసిన ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కునేందుకు కుట్ర చేస్తుందన్నారు. మూడెకరాల భూమి పంపిణీ మాట మరిచిపోయిన పాలకులు ఇప్పుడు ఉన్న భూమిని లాక్కునేందుకు ముందుకు రావడం దుర్మార్గమన్నారు. అవసరమైతే ఈ వ్యవహారంపై జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు అమీర్, అన్వర్, జాకార్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానులతో ప్రజలకు ఎంతో మేలు



నవతెలంగాణ-గజ్వేల్

బస్తీ దవాఖానులతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ కిషన్ రెడ్డి, శ్యామల మల్లేశం యాదవ్ అన్నారు. శనివారం ముట్రాజ్ పల్లి గ్రామంలో బస్తీ దవాఖాన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో మున్సిపల్ పరిధిలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. సకాలంలో ప్రజలకు ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం ఈ ఆసుపత్రులు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పల్లె ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి చూపించలేదని వారు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో వంద పడకల జిల్లా ఆసుపత్రి, అందుబాటులోకి రాగా, మరో వంద పడకల మాతా శిశు కేంద్రం అందుబాటులోకి వస్తుందని వారు చెప్పారు. ఈ సమావేశంలో గ్రామ నాయకులు ఇగ్బాల్, బాబు యాదవ్, వార్డు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధియే లక్ష్యం


- జెడ్పీటీసీ రణం జ్యోతి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని ఇందుప్రియల్ గ్రామంలో శనివారం బీసీ కాలనీలోని ఎంపీటీసీ నిధుల ద్వారా ఐదు లక్షల విలువైన పనులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయన్నారు. త్వరలో ఇందుప్రియాల్ అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అన్నా రెడ్డి గారి వెంకటరెడ్డి గ్రామ సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ ఎంపిటిసి మల్లేశం గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వే హబ్‌గా గజ్వేల్



- త్రిబుల్ఆర్ చుట్టూ రైల్వే మార్గం
- సర్వే పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ -గజ్వేల్

రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న గజ్వేల్ కేంద్రం రైల్వే హబ్బుగా మారనున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమ్మేళనంతో ఏర్పడుతున్న త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు చుట్టూ రైల్వే మార్గం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదన అమలుకు కావలసిన సాయం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పడితే గజ్వేల్ ప్రాంతం అభివృద్ధి మరింత స్థాయిలో ఎదిగే అవకాశం ఉంది. కేంద్రం త్రిబుల్ ఆర్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలను సిద్ధం చేసి సిగ్నల్ ఇచ్చింది. రైల్వే స్టేషన్ కేంద్రాలకు గజ్వేల్ పట్టణం కీలకంగా మారే అవకాశం ఉంది. హైదరాబాద్ స్టేషన్ లో రైల్వే విస్తీర్ణం ప్రస్తుత పరిస్థితుల్లో అవకాశం లేనందున గజ్వేల్ పట్టణాన్ని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు రైల్వే హబ్బుగా మార్చేందుకు ప్రతిపాదన చేశారు. సికింద్రాబాద్, నాంపల్లి స్టేషన్ల వద్ద రైలు నిలిపేందుకు కావలసిన స్థలం లేకపోవడంతో ప్రస్తుతం గజ్వేల్ రైల్వే స్టేషన్ వద్ద వాటిని అదనముగా స్టేషన్ ఏర్పాటు చేసి వెయిటింగ్ స్టేషన్గా ఇక్కడినుండే రైళ్లు ప్రారంభించేలా దక్షిణ మధ్య శాఖ అధికారులు ఇప్పటికే ప్రతిపాదించారు. ఇకనుండి సికింద్రాబాద్ నాంపల్లి స్టేషన్ లో రైళ్ల నిల్వ సామర్థ్యం ఎక్కువగా కావడంతో గజ్వేల్ కు మారుస్తున్నారు. త్వరలో ఈ ప్రక్రియ ప్రారంభమైన అవకాశం ఉంది.

కీలకంగా మారుతున్న గజ్వేల్

గత సంవత్సరం గజ్వేల్ పట్టణంలో ఎరువుల రేక్ పాయింట్ వల్ల లా జిస్టిక్ హబ్బుగా మారటానికి త్రిబుల్ ఆర్ చుట్టూ ఏర్పాటు చేసే రైల్వే లైన్ మార్గం ఎంతో



ఉపయోగపడుతుందని చెప్పాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలో త్రిబుల్ ఆర్ కు సంబంధించిన పనులు క్షేత్రస్థాయిలో సర్వేలు పూర్తి చేస్తుంది. త్రిబుల్ ఆర్ 323 కిలోమీటర్లు పొడవు ఉండగా, ఉమ్మడి మెదక్ జిల్లాలోనే 110 కిలోమీటర్ల వరకు ఉంది. 14 మండలాల పరిధిలోని 73 కి పైగా గ్రామాల్లో భూసేకరణ చర్యలు ప్రారంభించారు. గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవ్పూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్, సంగారెడ్డి మీదుగా కంది వరకు రోడ్డు విస్తరించనున్నారు. త్రిబుల్ ఆర్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తొలి విడత రోడ్డు నిర్మాణం ఉమ్మడి మెదక్ జిల్లాలో చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ నిర్ణయించింది. తూప్రాన్ నుండి సంగారెడ్డి వరకు 60 కిలోమీటర్ల మేర ముందుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని భావిస్తుంది. త్రిబుల్ ఆర్ చుట్టూ రైల్వే లైన్ ప్రతిపాదన తెరపైకి రావడంతో గజ్వేల్ ప్రాంతంలో నివసిస్తున్న ఉద్యోగులు, వ్యాపారులు, అన్ని కాలాల్లో కూరగాయల పంటలు సాగు చేస్తున్న రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. మెదక్ జిల్లా మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు 151.36 కిలోమీటర్ అడుగున న్యూ బ్రాడ్ గేజ్ రైల్వే నిర్మాణం జరుగుతుంది. కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్లడానికి ఇప్పటివరకు రోడ్డు మార్గమే ఆధారం. ఈ లైన్ వల్ల సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మనోరబాద్ మీదుగా కొత్తపల్లి వరకు అక్కడ నుంచి పెద్దపల్లి గ్రాండ్ ట్రంకర్ లైన్ తో అనుసంధానం చేస్తారు.



దీంతో న్యూఢిల్లీ, హైదరాబాద్, తిరుపతి, కలకత్తా, బెంగళూరు ఇతర ప్రాంతాలకు కలుపుతూ జాతీయ లైన్ గా మారనున్నది. పెద్దపల్లి గ్రాండ్ ట్రంకర్ లైన్ కు ఇప్పటివరకు సికింద్రాబాద్ కాజీపేట మార్గం అనుసంధానంగా ఉండేది. మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి అయితే ప్రయాణికులకు దూర భారం తగ్గుతుంది. సిద్దిపేట జిల్లా తో పాటు మెదక్ సిరిసిల్ల కరీంనగర్ జిల్లాలకు మంచి ప్రయోజనం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు భావిస్తున్నారు. మనోహరాబాద్ నుంచి సిద్దిపేట వరకు 75 కిలోమీటర్ల మేర పనులు చివరి దశలో ఉన్నాయి. ఈ దసరా వరకు పూర్తవుతుందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సమీక్షలో అధికారులు తెలిపినట్లు తెలిసింది. వచ్చే నెలలో సికింద్రాబాద్ నుండి సిద్దిపేట వరకు ప్యాసింజర్ రైలు ట్రయల్ జరిపే అవకాశం ఉంది. ఇందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్రిబుల్ ఆర్ చుట్టూ రైల్వే లైన్ ప్రతిపాదన అమలుకు పూర్తిస్థాయిలో నోచుకుంటే గజ్వేల్ అదుర్స్ అని చెప్పాలి.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని బొర్రె గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పందన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి జాలిగామ లత, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ శంకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకరాజు, సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి స్రవంతి, రాజేందర్ రెడ్డి, సుధాకర్ , మల్లికార్జున్, స్పందన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

అడిషనల్ డీసీపీని కలిసిన డీడబ్ల్యూజేఎస్ జర్నలిస్టులు



నవతెలంగాణ -హుస్నాబాద్ రూరల్

సిద్దిపేట అడిషనల్ డీసీపీ సందెపోగు మహేందర్‌ను శనివారం హుస్నాబాద్ డివిజన్ దళిత్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ జర్నలిస్టులు సిద్దిపేటలోని పోలీస్ కమిషనర్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు బొడుమల్ల సంపత్, డిబ్యూజేఎస్ డివిజన్ కోశాధికారి జాల శ్రీనివాస్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆరె శరత్ తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ జర్నలిస్టుల నియోజకవర్గస్థాయి కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట నియోజకవర్గస్థాయి ముదిరాజ్ జర్నలిస్టుల నూతన కమిటీని శనివారం సిద్దిపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ గౌరవ అధ్యక్షులు వెంకన్న, గౌరవ సలహాదారు పరమేశ్వర్ తెలిపారు. కమిటీ నూతన అధ్యక్షులుగా రామకృష్ణ (ఆర్.కె) (10టీవీ), ప్రధాన కార్యదర్శిగా సతీష్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా వెంకట్ (సాక్షి), రవి (మన తెలంగాణ) సత్యనారాయణ (ఈనాడు), సహాయ కార్యదర్శులుగా అంజి (రాజ్ న్యూస్), అంకుష్ (జనం సాక్షి), సంతోష్ (సాక్షి), కోశాధికారిగా శ్రీకాంత్ (సాక్షి) లతోపాటు కమిటీ సభ్యులుగా రాజు (హెచ్ఎంటీవీ), శ్రీకాంత్ (6 టీవీ), శ్రీనివాస్ (ఏబి న్యూస్), వెంకట్ (టీ న్యూస్), బాలేష్ (దిశ), తిరుపతి (సూర్య), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ) మొత్తంగా 18 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నూతనంగా ఏర్పడిన కమిటీ పని చేస్తుందని తెలిపారు.

ఎర్రవల్లిలో జెడ్పీ నిధులతో బోరు బావి తవ్వకం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయాకు మహర్దశ సంతరించుకుందని మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపీపీ తాండ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో శనివారం నాగపూరి మైసమ్మ, పోచమ్మ గుడి దగ్గర జెడ్పీటీసీ నిధుల నుండి బోరు బావి తవ్వకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్య భిక్షపతి, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, ఉపసర్పంచ్ కనకయ్య,గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు నరేష్ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,తదితరులున్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికలు, మహిళలకు రక్షణ కరువు

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలోని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికలకు, తోటి మహిళా ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని, ఓ పాఠశాల ప్రిన్సిపాల్ కామాంధుడిలా మారాడని, ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కోరారు. శనివారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య అందుతుండడంతో పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పిస్తున్నారని అన్నారు. ఉపాధి కోసం అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పాఠశాలలో కొందరు మహిళలు నానా చాకిరీ చేస్తున్నారన్నారు. ఇదే అదునుగా భావించిన ఓ ప్రిన్సిపాల్ విజిలెన్స్ అధికారుల అండతో మహిళలను, తోటి ఉద్యోగులను, లైంగికంగా వేధిస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటన జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు. అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. త్వరలోనే తగిన ఆధారాలతో కోర్టులో పిటిషన్ కేసు వేస్తానని తెలిపారు. మంత్రి హరీశ్‌రావును చూసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కుటుంబం పరిస్థితులు, ఆర్థిక పరిస్థితి ఆసరాగా చేసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ



విషయమై త్వరలోనే మంత్రి హరీశ్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులుతో కలిసి పరిస్థితిని వివరిస్తామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ తతంగం నడుస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మల్లిక్, యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, బైరి సాయి, రాకేష్, సిద్ధిరాములు గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

నవతెలంగాణ-మర్కుక్

వానాకాలంలో అధిక సాంద్రత పద్ధతిలో వరి సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని జిల్లా వ్యవసాయ అధికారి కె.శివ ప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాలలోని వేద సాగు వరి పొలాలను, అధిక సాంద్రత పద్ధతిలో వేసిన పత్తి పొలాలను, ఆయిల్ పామ్ తోటలను ఆయన మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో ఈ వానాకాలంలో వేదసాగు ద్వారా సాగు చేసి నాటు ఖర్చులు, కలుపు ఖర్చులు తగ్గించుకున్నారన్నారు. సంప్రదాయం నూనె గింజల కంటే ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రేట్లు అధికంగా ఉంటుందని, మొక్కలు నాటిన తరువాత 4వ సంవత్సరం నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో ఆదాయం పొందొచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అందజేస్తున్న సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుకు డ్రిప్ 90 శాతం రాయితీ,



మొక్కలను రాయితీకి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా వరి, చెరుకు, పండ్ల తోటలు తప్ప అన్ని పంటలు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ భాగ్య భిక్షపతి, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ తదితరులున్నారు.

విద్యార్థులకు ప్రతియేటా ప్రోత్సాహక నగదు

- పూర్వ విద్యార్థిని శివ నందినికి రూ.20 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని వడ్లూర్ గ్రామానికి చెందిన ఇట్టడి రవీందర్‌రెడ్డి తన తల్లిదండ్రులు ఇట్టడి బాలవ్వ రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆదర్శ విద్యాలయంలో 6 నుండి ఇంటర్ వరకు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రతియేటా రూ.5 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేయడానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో విద్యనభ్యసించి 6 నుండి ఇంటర్ వరకు వార్షిక ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.5 వేల చొప్పున నగదును ప్రోత్సాహకంగా ఇట్టడి రవీందర్ రెడ్డి అందజేశారు.



ఆదర్శ విద్యాలయ పూర్వ విద్యార్థి శివ నందిని పై చదువుల కోసం రూ.20 వేల నగదును ఆర్థిక సహాయంగా రవీందర్ రెడ్డి అందజేశారు. ఆదర్శ విద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రతియేటా నగదును ప్రోత్సాహకంగా అందజేయడానికి రవీందర్ రెడ్డి శ్రీకారం చుట్టడం అభినందనీయమని ఆదర్శ విద్యాలయ చైర్మన్ కనగండ్ల తిరుపతి, ప్రధానాచార్యులు హర్జీత్ కౌర్ అన్నారు. అనంతరం విద్యాలయ గణితశాస్త్ర ఉపాధ్యాయుడు వేణు ప్రసాద్ తన తల్లిదండ్రులు సత్తమ్మ-మధుసూదన్ సంస్మరణార్థం 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా బెల్టులు పంపిణీ చేశారు.

అధికారుల, ప్రజా ప్రతినిధులు బెదిరింపులు మానుకోవాలి

- 10వ రోజుకు చేరుకున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల కేంద్రంలోని జీపి కార్మికుల సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈకార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.భాస్కర్ శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించి జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమండ్ చేశారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారుల వేధింపులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తుందని విమర్శించారు. ఒక కుటుంబం బతికేందుకు రోజుకు రూ.178



సరిపోతాయని ప్రధాని మోడీ ప్రకటించడం దుర్మార్గమన్నారు. నిద్రలేచిన నుంచి గ్రామంలో చెత్త ఊడుస్తూ, రోడ్లను, మురికి కాలువలు శుభ్రం చేస్తున్న వారిని ఆరోగ్యపరంగా అనేక సమస్యలు వెంటాడుతున్నా. వారి బాగోగులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచి, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్మికులు శ్రీనివాస్, ప్రశాంత్, రవి, రాకేష్, పురుషోత్తం, ప్రభాకర్, పోషెట్టి, వినోద, దుర్గవ్వ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రఘునందన్ రావు చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట: మల్లన్న సాగర్ అడిషనల్ కెనాల్ నిర్వాసితులకు చెక్కులు ఇప్పించిన ఘనత దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావుకే దక్కుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం,సీనియర్ నాయకులు విబీషన్ రెడ్డి తెలిపారు.శనివారం మండలంలోని గణపురం గ్రామంలో మల్లన్న సాగర్ అడిషన ల్ కెనాల్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు చెక్కులు ఇచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే చిత్ర పటానికి రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన కోర్టులో కేసు వేసి వారికి చెక్కులు వచ్చేదాకా వారి వెంట ఉండి చెక్కులు ఇప్పించి ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. రైతుల కోసం కొట్లాడి చెక్కులు ఇప్పించినందుకు ఘనపూర్ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూతు అధ్యక్షులు బుచ్చిరాజు, బాలకిషన్, ఉపాధ్య క్షులు నంట సామి రెడ్డి,మండ ల ప్రధాన కార్యదర్శి పరమేష్, దళిత మోర్చా ప్రధా న కార్యదర్శి కొమ్ము కరుణాకర్,రైతులు లస్మవ్వ, మైసవ్వ, బైండ్ల లక్ష్మి, బైండ్ల నర్సింలు, నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు

- గజ్వేల్ సబ్ కోర్టు మేజిస్ట్రేట్ ప్రియాంక,ఏసీపీ రమేష్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థులు క్రమశిక్షణ శ్రద్ధతో చదివితే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని గజ్వేల్ సబ్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక, గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీ విద్యానికేతన్ హైస్కూల్ ఎస్ ఎస్ సి, సిబిఎస్ఇ విద్యార్థుల వద్ద నుంచి గౌరవ వందనం స్వీకరించారు. గజ్వేల్ సబ్ కోర్ట్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక, గజ్వేల్ ఏసిపి శ్రీ రమేష్, పాల్గొని విద్యార్థుల చేత క్రమ శిక్షణ, స్నేహ సంబంధాలుగా ఉంటామని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడమే గాక మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాల యజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు నాయకత్వ లక్షణాలే కాకుండా బాధ్యతలు ఏలా నిర్వర్తించాలో తెలుస్తుందని యజమాన్యాన్ని అభినందించారు. అనంతరం హైస్కూల్లో బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ పండుగ సందర్భంగా బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించడం జరిగిందన్నారు.విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకొని రావడం విద్యార్థులలో సాంప్రదాయ పద్ధతులు అలవర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు యజమాన్యం నిర్వహించడం వలన విద్యార్థులకు సాంప్రదాయ దుస్తులను ధరించడం పద్ధతులను అవలంబించుకోవడం తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్ రాయప్ప,విజయపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక మున్సిపాలిటీ రూ.50 కోట్లు ఇవ్వాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటి అభివృద్ధి కోసం రూ 50 కోట్ల నిధులు ఇవ్వాలని మున్సిపల్,ఆర్థిక శాఖల మంత్రులు కేటీఆర్ హరీష్ రావు లకు ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. టియుఎఫ్ ఐ డి సి ద్వారా ఇస్తే ప్రజలపై అప్పు భారం పడుతుందని, ఆ నిధుల్ని ఎస్ డిఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) కింద ఇవ్వాలని కోరారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్, సిద్దిపేట వలే దుబ్బాకను అభివృద్ధి చేస్తామని ఉప ఎన్నికల్లో చెప్పిన మంత్రి హరీష్ రావు దుబ్బాకపై ఎందుకు వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. టి యు ఎఫ్ ఐడి సి నిధులు రూ.20 కోట్లతో స్మశాన వాటికలు నిర్మిస్తున్నరే తప్ప విజ్ఞానానికి అవసరమైన గ్రంథాలయాన్ని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,ఐటిసి భవనం,మున్సిపల్ కార్యాలయం, ఆడిటోరియం, అగ్నిమాపక కేంద్రంలను ఎందుకు నిర్మించలేరని ప్రశ్నించారు. నియోజకవర్గానికి రావల్సిన నిధులు, పెండింగ్ భవనాలు,అభివృద్ధి పనుల కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని మంత్రులు కేటీఆర్,హరీష్ రావులకు లేఖను పంపించడం జరిగిందన్నారు. నిజంగా దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికల్లో మంత్రి హరీష్ రావు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టీఎన్జీవో నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా మూడోసారి గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శిగా కోమండ్ల విక్రమ్ రెడ్డి, సహాధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కేంద్ర కార్యవర్గ సభ్యులు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా గ్యాదరి పరమేశ్వర్, విక్రంరెడ్డిలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మమ్మల్ని అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకున్న యూనిట్ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు, ఫోరం అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు, ప్రతి ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికకు సహకరించిన ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర కమిటీ ఎలాంటి సూచన చేస్తే ఆ విధంగా తాము కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

అధికారంలో ఉండి.. ప్రతి పక్షాలపై ధర్నా చేయడం హాస్యాస్పదం

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షాలపై ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందని, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తోందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని అన్నారు. రైతులపై వివక్ష చూపుతూ, రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీని నిందిస్తే ఊరుకోమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మండల అధ్యక్షులు బంక చందు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనకయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ఉద్యమకారుడు కనకయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగారావు, గుంటుక రాజు, నాగు ముదిరాజ్, సంతోష్, ఉమర్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో కనకయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.17,500 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో కనకయ్య కుటుంబానికి అన్ని విధాల సహాయం అందించేందుకు తామ వంతు కృషి చేస్తామని వారు చెప్పారు. గజ్వేల్ మండలంలోని నాయకులు తగిన ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. ఇందులో భాగంగా గుంటుక రాజు 5000. నర్సింగారావు 5000, గోలి సంతోష్ 2500, నాగు ముదిరాజ్ 2000, షాహిద్ 1000, ఉమర్ 1000, తాహిర్ 1000, తదితరులు ఆర్థిక సాయం అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు కొండపోచమ్మ సాగర్‌లో మునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-ములుగు

ప్రమాదవశాత్తు కొండుపోచమ్మ సాగర్ డ్యాంలో మునిగి మృతి చెందిన సంఘటన ములుగు మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రంగాకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... హైదరాబాదులోని మియాపూర్ న్యూ ఆఫీస్‌పెట్‌కు చెందిన అబ్దుల్ అసిఫ్(20) తన స్నేహితులతో కలిసి శుక్రవారం ములుగు మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యాం చూడడానికి వచ్చారు. స్నేహితులతో కలిసి డ్యామ్ లో స్నానం చేయడానికి దిగారు. లోతు తెలియక అందులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసుల సహాయంతో కొండపోచమ్మ సాగర్ డ్యాంలో వెతికగా శనివారం ఉదయం మృతదేహం లభించింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

వెరికోసిల్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి వెరికోసిల్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించారు. రూ.1 లక్ష ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంజూరు అయిన పత్రాన్ని శనివారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా భాదితుడు ఎల్ ఓసి మంజూరు చేయించిన కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు,సీఎం కేసీఆర్ లకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రాంరెడ్డి, మండల యాదవ సంఘం అధ్యక్షుడు శేఖర్ యాదవ్, రణం ప్రశాంత్, కొంగ వెంకటేశం, ఉదయ్, సాయి, వేణు,గుండె రాజు,హేమంత్, రాజు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు వరాలు



నవతెలంగాణ-బెజ్జంకి

ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు గొప్ప వరం లాంటివని వాటిని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు దారం తిరుపతి రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బాల వికాస ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దారం తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడకవర్ ఆస్పత్రి వైద్య బృందం గ్రామంలోని రోగులకు ఉచిత బీపీ, మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బాలవికాస ప్రతినిధులు అన్నామేరీ, సుజాత, మెడికవర్ ఆస్పత్రి వైద్య బృందం, హాజరయ్యారు

దాతల సహకారం అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు

దాతల సహకారం అభినందనీయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం ఖానాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన మరబోయిన నవీన్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి పేరు తీసుకురావాలన్నారు. సంపాదించిన కొంతలో దాతృత్వ గుణం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐలేని సతవ్వ, ఎస్ఎంసి చైర్మన్ గుడేపు నర్సింలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మల్లేశం, సీనియర్ నాయకులు గుండెల్లి మల్లయ్య, ముస్త్యాల రమేష్, శనిగరం రాజు, కాయిత కృష్ణమూర్తి, గుడేపు కనకయ్య,పెంబర్తి అనిల్ యాదవ్, నంగునూరు ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-నారాయణఖేడ్

సిర్గాపూర్ మండలంలోని పోచాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పోల్కం విట్టల్ మరియు సీనియర్ నాయకులు బస్వరాజ్‌లు యువనాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సారథ్యంలో నియో జకవర్గంలో అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు వారు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి,ఖేడ్ మండ ల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీటీసీ రాములు, గోసాయిపల్లి సర్పంచ్ సాయ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్, నాయ కులు బస్వరాజ్ పాటిల్, వీరన్నసేట్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల ఆవిష్కరణలో ఎన్ఎంఆర్ పాత్రపై చర్చ



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిర్మాణ ఆధారిత ఔషధ ఆవిష్కరణ కోసం వివిధ రకాల అణు అయస్కాంత ప్రతిధ్వని (ఎన్ఎంఆర్) నమూనాలను అభివృద్ధి చేసినట్టు భటిండాలోని పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీలో శనివారం ఆయన ఎన్ఎం ఆర్ సాధనంగా ఔషధ తయారీపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. రసాయన సమ్మేళనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, జీవ అణువులను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు లిగాండ్, ప్రోటీన్ ఆధారిత విధానాలను ఉపయోగించడం వంటి ఇతర పద్ధతుల కంటే ఎన్ఎంఆర్ అనేక ప్రయోజనాలను అందిస్తుందని స్పష్టీకరించా ారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి డి.అంజయ్య హాజరై.. విద్యార్థుల పురోగతి గురించి చర్చించారు. ప్రతీనెల 3వ శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని అంజయ్య తెలిపారు. విద్యా నాణ్యత మెరుగుదల, అభ్య సనా ఫలితాలు, పాఠశాల సౌకర్యాల మెరుగుదల, మధ్యాహ్న భోజనం అంశాలను గురించి చర్చించారు. తల్లిదండ్రులు ప్రతీరోజు విద్యార్థులను పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. పీ.ఎం-శ్రీ కార్యక్రమంలో నందికంది పాఠశాల ఎంపిక అయిందని.. దీనిద్వారా పాఠశాల సౌకర్యాల కోసం రూ.2 కోట్ల వరకు కేంద్రప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్య కమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కాన్వోపాత్ర, సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించేందుకే పాఠశాలల్లో వివిధ రకాల పండ గలను నిర్వహిస్తున్నట్టు పాఠశాల చైర్మెన్ అశోక్‌రెడ్డి అన్నారు. అల్లిపూర్‌లోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో పాఠశాల లోని విద్యార్థినిలు రకరకాల అలం కరణల్లో నృత్యాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. తమ పాఠశాలలో అన్ని పండగలను నిర్వహించి విద్యార్థుల్లో లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ.. అందజేత

నవతెలంగాణ-జోగిపేట

ఓ వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ దరఖాస్తు ద్వారా ట్రేస్ చేసి.. తిరిగి అతనికి శనివారం జోగిపేట ఎస్సై సామ్యా నాయక్ అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మైసన్నగారి ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి తన 'రియల్ మీ' ఫోన్‌ను పోగొట్టుకోగా.. సీఈఐఆర్ గురించి అవగాహన ఉండడంతో ఆ సైట్‌లో రిజిస్టర్ అయి.. జోగిపేట పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను పోలీసులు రికవరీ చేసి.. ప్రేమ్ కుమార్‌కు అందజేశారు.

కల్లుగీత వృత్తిదారులకు రూ.లక్ష సాయమివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

నిరుపేద కల్లుగీత వృత్తిదారులకు లక్ష రూపాయలు సాయం అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి జగదీష్‌కు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో వ్యక్తిగతంగా సుమారు 500 మంది కల్లుగీత కార్మికులు చేసుకున్న దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుపేద గౌడ కల్లు గీత కార్మికులందరికీ ప్రభుత్వం లక్ష రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులకు సాయం అందజేయాలన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారి జగదీశ్వర్ మాట్లాడ ుతూ.. ఇచ్చిన దరఖాస్తులన్నీ ప్రభుత్వానికి పంపుతావ ున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా నాయకులు ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కామన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో గురుకుల విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ గ్రామంలో గల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి జి.భవిష్‌రెడ్డి (హా.నెం:2420606) సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష సీయూఈటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 99.69 పర్సంటైల్ సాధించాడు. ఈ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ న్యూ ఢిల్లీ నిర్వహించగా.. 14 లక్షల మందీ విద్యార్థులు హాజరయ్యారు. కాగా నిరంతర శ్రమ మరియు దృఢ సంకల్పంతో చదవడం, మైనార్టీ గురుకులాల ఉపాధ్యాయుల నిరంతర సహకారం, ప్రోత్సహంతోనే ఈ విజయాన్ని సాధించినట్లు జి.భవిష్యరెడ్డి తెలిపారు. ఈ అర్హతతో మైసూర్ సెంట్రల్ యూనివర్సిటీలో బీఏ(హానర్స్) కోర్స్ చేసి.. తద్వారా భవిష్యత్తులో తాను ఐఏఎస్ కావాలన్నదే తన లక్ష్యమన్నారు.. ఈ విజయానికి తోడ్పాటు అందించిన మైనార్టీ గురుకులాల కార్యదర్శి బి.షఫీ ఉల్లాకి, సంగారెడ్డి(ఆర్ఎల్‌సీ) డాక్టర్.నర్సింహకి, ప్రిన్సిపాల్స్ జమీల్, జే.రాములు, శ్రీశైలం, ఉపాధ్యాయ, ఇతర మైనార్టీ గురుకుల బృందానికి భవిష్‌రెడ్డి తల్లి జి.స్వాతి, మామ మహిపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్‌రెడ్డిని అల్గోల్ మైనార్టీ గురుకులాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పూల మాల, శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్, కోఆర్డీనేటర్ రహీం, నాగర్జున తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-పుల్కల్

సమస్యల పరిష్కారానికి గత పదిరోజులుగా పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. పుల్కల్ మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ శనివారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ.. చాలీచ ాలని వేతనాలతో కాలం వెలదీస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వారికి కనీస వేతనం రూ.19,000 చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే ప్రమాదంలో మరణ ించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని.. లేని యెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కమిటీ సభ్యులు గంగారాం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గ్రామాపాధ్యక్షులు ఎండి.రజాక్, సీఐటీయూ మండల కార్యదర్శి కృష్ణ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

హత్నూర : మండల కేంద్రమైన హత్నూర ఎంపీడీఓ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు పలు డిమాండ్లతో కూడిన బ్యానర్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇండ్లు కాలిపోయిన బాధితులకు అండగా ఏఐబీఈఎస్ఎస్



నవతెలంగాణ-నారాయణఖేడ్

నాగల్గిద్ద మండలంలోని మేఘ్యానాయక్ తాండాలో బానోత్ సుకలాల్, నరేందర్ నాయక్‌లకు చెందిన రెండు ఇండ్లు విద్యుద్ఘాతంతో ఇటీవలే పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ ఇంట్లోని ధాన్యం, బట్టలు, నిత్యావసర సామగ్రి మొత్తం పూర్తిగా బూడిద అయింది. ఇరవై రోజుల క్రితమే వివాహం జరిగిన నవ వధువరులకు సంబంధించిన నగలు, కానుకలు కూడా కాలిపోయాయి. ఆర్థిక నష్టం కూడా చాలా జరిగిందని బాధితులు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఎఐబేస్ నాయకులు బాధితుల ఇండ్లను సందర్శి ంచి.. ఇరు కుటుంబాలకు రూ.7వేల విలువ గల వంట సామగ్రిని అందజేశారు. ప్రభుత్వం కూడా స్పందించి బా ధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని.. ఇండ్లు మంజూరు చేయాలన్నాన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐబేస్ నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మేఘ్య నాయక్, కే హరి సింగ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జీవన్ రాథోడ్, శివ నాయక్, చందర్ రాథోడ్, డివిజన్ అసోసియేట్ అధ్యక్షులు గణపతి, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, నాగలిగిద్ద మండలాధ్యక్షులు సర్దార్ పవార్ పాల్గొన్నారు.

'నియోప్రగతి' పాఠశాలలో బోనాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్‌లోని నియోప్రగతి ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాలు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ కె.ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బోనాలను పాఠశాలలో నిర్వహించి.. వాటి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించ ామన్నారు. కరెస్పాండెంట్ కె.వెంకటరత్నం మాట్లాడుతూ.. అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కాగా విద్యార్థులు తయారు చేసిన బోనాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యా యుల బృందం, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.



చెరుకు రైతులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని కొత్తూరు(బి) చక్కెర ఫ్యాక్టరీ రైతులకు బిల్లులు ఇవ్వకుండా, కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నదని.. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు, వేతనాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతుల పక్షాన టీజేఏస్ నాయకుడు మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ మొండి వైఖరి విడనాడాలని ఊరూరా ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగా ఈనెల 18న జహీరాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో రైతులు, కార్మికులతో కలిసి మహ దీక్ష చేపట్టనున్నట్ట తెలిపారు. అన్ని గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కొత్తూర్ (బి) ఫ్యాక్టరీ మూతపడకుండా రైతులు కార్మికుల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు శేఖర్, అంజన్న, జైపాల్, మక్బుల్ మియా, నాగన్న, ఏసన్న, కార్మికులు ఉన్నారు.



మన్నాన్‌పల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మన్నాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాధికారి భీమ్‌సింగ్ శనివారం సందర్శించారు. విద్యాబోధన, మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడ ుతూ.. గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా చూడాలన్నారు. అటు పిమ్మట పాధ్యాయులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రయివేటు పాఠశాలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతున్నదన్నారు. అంతే కాకుండా ఉచితంగా నోటు పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు, క్రీడా వస్తువులు అందుతున్నాయని.. కాబట్టి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. అనంతరం నూత ్నంగా ప్రోగ్రామ్ నుండి వచ్చిన క్రీడా కిట్‌ను ఎంఈఓ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బాలాజీ, యూసుఫ్, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్సై అబ్దుల్ సాజిద్‌కు ఉత్తమ పోలీసు సేవా పథకం

నవతెలంగాణ-జహీరాబాద్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పోలీసు సేవా పతకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే జహీరా బాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధు లు నిర్వహిస్తున్న అబ్దుల్ సాజిద్‌కు ఈ పతకం దక్కింది. ఈ సందర్భంగా అబ్దుల్ సాజిద్ మాట్లా డుతూ.. ప్రభుత్వమిచ్చిన అవార్డుతో తన వృత్తిలో మరింత నైపుణ్యాన్ని మెరుగుపర్చుకుంటానన్నారు.

టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యురాలిగా కత్తి కార్తీక



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యురాలిగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్‌ను నియమించారు. మధు యాష్కీ గౌడ్ చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీకి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ వేణుగోపాల్ పిసిసి ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులతో పాటు కార్తీకను నియామకం చేశారు. ప్రచార కమిటీ కార్యనిర్వహక కమిటీలో మొత్తం 21 సభ్యులను నియమించారు. కత్తి కార్తీక గౌడ్ కొద్ది కాలంగా దుబ్బాక నియోజకవర్గ కార్యక్రమాల లో చురుకుగా పాల్గొంటున్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గ ప్రజలతో మమేకమైపోతున్నారు. మృతుల కుటుంబాలకు తాను ఉన్నానని భారోసానిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొందుతూ దుబ్బాక నియోజకవర్గంలో తనకు తానే పోటీగా నిలుస్తూ, అటు రాజకీయ వర్గాలలో ఇటు ప్రజలలో మంచి పేరును సంపాదించుకున్నారు.

రాహుల్ జోడో యాత్రలో పాల్గొన్న కత్తి కార్తీక గౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ- చేగుంట

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వ హక సభ్యురాలు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నిర్వహించిన భారత్ జూడో యాత్ర లో పాల్గొనగా, న్యూ ఢిల్లీలో జరిగిన కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీకకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నట్టు రామాయపల్లి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోకల్ కార్ రతన్ లాల్ పేర్కొన్నారు . విద్యా కమిటీ చైర్మన్ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ డేను నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి బోధనను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాణి ఉపాధ్యాయులు ఉపేందర్ సుకన్య విద్యా వాలంటరీ మానస, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

సింగిల్ ఫేస్ మోటార్లను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ- చేగుంట


తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ బోర్ మోటర్‌ను శనివారం గ్రామస్తులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివ, బండ మల్లయ్య, బాల పోచయ్య, యాదగిరి, స్వామి, అంజయ్య, స్వామి, ఎల్లయ్య, ఎల్లం, నర్సింలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అనూహ్య స్పందన

రెండో రోజు పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత

నవతెలంగాణ-మెదక్

మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉత్సాహంగా కొనసాగింది. రెండో రోజు నియోజకవర్గంలోని 18 ఏళ్ల పైబడిన యువతీ యువకులు డ్రైవింగ్ లైసెన్స్ కోసం పెద్ద ఎత్తున తరలివచ్చారు. తొలి రోజు 1633 దరఖాస్తులు రాగా, రెండో రోజు 1664 దరఖాస్తులు వచ్చాయి.



చదువుకున్న స్కూల్‌కు విరాళం ఇచ్చిన విద్యార్థిని

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

చదువుకున్న స్కూలుకు ఆర్థిక సహాయం చేసి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు ఓ విద్యార్థిని. శనివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ హైస్కూల్ ఉపాధ్యాయుడికి రూ. 9 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఆడెపు నరసింహులు, భవానీల కూతురు సంజన పాఠశాలలో పూర్వ విద్యార్థి అని గుర్తు చేశారు. తాను ఐదు సంవత్సరాలుగా కూడబెట్టుకున్న పాకెట్ మనీని విద్యార్థుల కోసం పాఠశాలకు విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు సంజనను ఆదర్శంగా తీసుకొని చేదోడు వాదోడుగా ఉండేలా కృషి చేయాలని పేర్కొన్నారు. పుట్టిన రోజు సందర్భంగా తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు విరాళాలు ఇవ్వాలని ఆలోచన ఎంతో గొప్పదన్నారు. విరాళంగా రూ.9 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి అనురాధ అందజేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఐఐటీ హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ సీటును పొందినట్లు తెలిపి, తన వద్దనున్న పోటీ పరీక్షలకు, అకాడమిక్ విభాగాలకి చెందిన వివిధ రకాలైన దాదాపు వందకు పైగా పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి



అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, మంజుల, బాల నర్సయ్య, రామకృష్ణ రెడ్డి, రాజా రెడ్డి, ఈశ్వర్, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇచ్చిన అధ్యాపకులు

నవతెలంగాణ-గజ్వేల్

అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల బృందం విజ్ఞప్తి చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి అధ్యాపకుల బృందం వినతిపత్రం అందించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు నుండి గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నామని వారు చెప్పారు. సీఎం కెసిఆర్ కలలను నిజం చేసేందుకు కేజీ టు పేజీ విద్యలో భాగంగా మొట్టమొదటిసారి గజ్వేల్‌లో ఏర్పాటు చేశారని ఈ కళాశాలలో తామంతా పనిచేస్తూ మంచి విద్యా ఫలితాలను తీసుకొస్తున్నామన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు రెన్యూవల్ చేయనందున కళాశాలకు వెళ్లలేకపోతున్నామని, అయితే కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు కళాశాలలో పనిచేస్తున్నామన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాం : ఎమ్మెల్సీ

గజ్వేల్‌లో అతిథి అధ్యాపకుల నుంచి వినతిపత్రం



అందుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మంత్రి హరీష్ రావు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు.

పచ్చి రొట్టె వాడకం రైతులకు ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-గజ్వేల్

పచ్చి రొట్టె వాడకం రైతులకు ఎంతో ఉపయోగమని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ తెలిపారు. శనివారం గజ్వేల్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో రైతులకు పచ్చి రొట్టె ఎరువులు జీలుగ పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులు వాడకంపై రైతులకు సలహాలు పాటించాలని ఆయన సూచించారు. ఎరువుల వాడకంపైన సాంకేతిక సలహాలు రైతులకు వివరించామన్నారు. పచ్చి రొట్టె వాడకం ద్వారా సేంద్రియ పదార్థం ఆకుపెంట నత్రజని పెరుగుతాయన్నారు. నేల సత్తువ నిర్మాణం వృద్ధి చెందుతుందన్నారు. నేలకు నీటిని నిలిపి ఉంచుకునే శక్తి పెరుగుతుందన్నారు. నేలకోతలు నివారించి నేలపై పొరను రక్షిస్తుందన్నారు. మొక్కల వైరా బాగా వృద్ధి చెంది నేల అడుగు పోరం నుంచి పోషకాలు సంగ్రహిస్తాయన్నారు. ఒక ఎకరం భూమిలో పచ్చి రొట్టె పంటను దున్నడం వల్ల ఎకరం సిఫార్సు చేసిన యూరియాలో ఒక బ్యాగ్ యూరియా తగ్గించవచ్చన్నారు. పిఎస్బి భూముల్లో లభ్యంగానే రూపంలో ఉన్న బాస్వరాన్ని ఈ బ్యాక్టీరియా జాతులు



లభ్యత రూపంలోకి మార్చి మొక్కలకు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగరాజు, ఏఈఓ మాధవి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శని త్రయోదశి



నవతెలంగాణ-వర్గల్ : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి సన్నిధిలో శని త్రయోదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది . శనివారం తెల్లవారు జామున వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్ , బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి శని త్రయోదశి మహోత్సవానికి అంకురార్పణ చేశారు . ఆనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయ అర్చకుల మంత్రోశ్చరణల మధ్య శ్రీ శనైశ్చరుడికి తైలాభిషేకాలు చేశారు . మకర , కుంభ , మీన , వృశ్చిక , కర్కాటక రాశులు కలిగిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా , 1200 లకు పైగా తైలాభిషేకాలు జరిగాయి. ఈ మహోత్సవం సందర్భంగా శ్రీ విద్యాధరి , శ్రీ శనీశ్వర , శ్రీ లక్ష్మీ గణపతి , శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య , శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి . భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా , భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవతెలంగాణ-చేర్యాల

వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడికొండ సదానందం అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన కడారి శ్రావణికి రూ.20 వేలు, తౌట సుధారాణి కి రూ.18 వేలు చెక్కులను శనివారం సదానందం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజు,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కంతుల రాజు, రజక సంఘం నియోజకవర్గ కన్వీనర్ పోరండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నారాయణకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ -గజ్వేల్

రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యులుగా ఎన్నికైన పులిమామిడి నారాయణను ఘనంగా సన్మా నించినట్లు గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ టి యు అధ్యక్షులు చిప్పల యాదగిరి తెలిపారు. శనివారం హైదరాబాదులో నారాయణ చాంబర్లో కలిసి ఆయనను సన్మానించారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక అందించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు, బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు కృషితో నారాయణ ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తుమ్మ శ్రీనివాస్, కృపానందం, వేలూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 6న జరిగే 'హాఫ్ మారతాన్'ను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6న సిద్దిపేటలోని రంగనాయక సాగర్ వద్ద జరిగే "హాఫ్ మారథాన్"లో దుబ్బాక, పరిసర ప్రాంతాల యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐ మున్నూరు కృష్ణ కోరారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్



విమలరెడ్డి, లచ్చపేట వార్డులో స్థానిక యువత, మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామంలో సర్పంచ్ తౌడ శ్రీనివాస్‌తో కలిసి హాఫ్ మారథాన్ గోడ పత్రికను సీఐ కృష్ణ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, శారీరకంగానే కాకుండా మానసికంగానూ మనిషి సామర్థ్యాన్ని పెంపొందించడానికి పరుగు ఎంతగానో దోహదపడుతుందన్నారు. హాఫ్ మారథాన్‌లో పాల్గొనే యువత ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ-కోహెడ

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు బదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడంతో పాటు పలు సమస్యల పరిష్కారానికి ఈ నెల 17న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లింగాల యాదయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ, నాయకులు ప్రశాంత్, పాల్గొన్నారు.

కార్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోహెడ : కోహెడ మండల కేంద్రంలోని పూసల సంఘ భవనంలో శనివారం మండల నూతన కార్ యూనియన్ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికలను వోటింగ్ పద్దతిలో నిర్వహించగా అధ్యక్షుడిగా బొమ్మగాని శివకుమార్‌గౌడ్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా గూళ్ల సతీష్ ,కోశాధికారిగా గద్దల రమేష్, ప్రచార కార్యదర్శిగా బస్వరాజు రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు.